స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

నంపుటి 16 * సంచిక 45 | హైదరాబాద్ | 16-2-63 | శనివారం | 4 పేజీలు 7 నయాపైసలు

ఏలూరులో 200 కార్మిక గృహాలు దగ్ధం

దాదాపు 3వేల మందికి నిరాశ్రయత

ఏలూరు, ఫిబ్రవరి 15

ఏలూరులోని కొత్తపేటకు చెందిన కార్మిక వాడలో దాదాపు 200 ఇళ్లు యీ సాయంత్రము అగ్ని ప్రమాదములో దగ్ధమయ్యాయి- ఈ ప్రమాదమువల్ల మూడువేల మంది వరకూ నిరాశ్రయులయ్యారు- కలెక్టరు శ్రీ వి.టి. ఆర్. నాయర్ అగ్నిప్రమాద స్థలానికివచ్చి చూసి బాధితులకు సహాయానికై ఏర్పాట్లు చేయుచున్నారు-

బొంబాయిలో ఝుపేరీ బజార్ హడ్తాళ్

దేశములో 20 వేల మంది కంసాలుల నిరశన దీక్ష

బొంబాయి, ఫిబ్రవరి 15

బొంబాయిలోని ప్రధాన పెండి బంగారము వ్యాపార కేంద్రమైన ఝుపేరీ బజార్‌లో నేడు హడ్తాళ్ జరిగింది- బొంబాయిలోని దాదాపు 10వేల మంది పెండి బంగారు వర్తకులు, కంసాలులు, కమీషన్ ఏజంట్లు నేడీ హడ్తాళ్‌లో పాల్గొన్నారు- శ్రీమాలీలను పిలువబడు ఒక తరహా కంసాలులు దాదాపు వెయ్యిమంది నేడు నిరశనదీక్ష పూనారు కూడా- అఖిలభారత శ్రీమాలీ సోనీ మహామండలి అధ్యక్షుడైన దేశవ్యాప్తముగా నేడీ నిరశన దీక్షలో దాదాపు 20 వేల మంది పాల్గొని ఉంటారని భావించబడింది.

రామచంద్రపురం ఫ్యాక్టరీపని కొనసాగి తీరుతుంది

మరో రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు పారిశ్రామికంగా సంతృప్తికరస్థితి

మౌలాలీ వద్ద ఎరువుల కర్మాగారం ప్రారంభిస్తూ కేంద్ర మంత్రి హామీ

(మా విలేఖరి) హైదరాబాద్, ఫిబ్రవరి 15

రాష్ట్రాల మధ్య అభివృద్ధి వ్యవహారాలలోగల వ్యత్యాసాలను తొలగించడానికి తాను కృషిచేస్తానని హామీ ఇస్తూ కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా పరిశ్రమలు ఏర్పాటయ్యేట్లు చూడడం, ప్రయివేటు పారిశ్రామికులు కూడా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేట్లు కృషి చేయడం తన కర్తవ్యమని ప్రకటించారు. మూడో ప్రణాళికాంతానికి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికముగా కూడా ప్రగమిస్తున్నదన్న సంతృప్తి ఏర్పడగలదని తా నాశిస్తున్నట్లాయన తెలిపారు.

నేటిసాయంత్రం కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మౌలాలీ స్టేషన్ వద్ద హైదరాబాద్ కెమికల్స్ ఫెర్టిలైజర్స్ కర్మాగారానికి ప్రారంభోత్సవం చేశారు- సభకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు

ఆంధ్రప్రదేశ్ జాతీయ భావ్యాగారంగా రూపొందడానికి వ్యాపకాయిక అభివృద్ధి సాధించాలి- అందుకు ఫెర్టిలైజర్లు ఎంతో దోహదం అవసరం. ఫెర్టిలైజర్లు తయారుచేయడానికై కొన్ని మూలపరిశ్రమలు సిద్ధంకావాలి. ఇలా వ్యాపకాయిక పారిశ్రామిక రంగాలకు తోడ్పాటు సంబంధమేర్పడుతున్నది- కొత్తగూడెం, విశాఖపట్నం ఫ్యాక్టరీలుకూడా ఉత్పత్తి ప్రారంభిస్తే రాష్ట్రానికి ఫెర్టిలైజర్లు సమృద్ధిగా దొరికే పరిస్థితి ఏర్పడగలదని ఆశిస్తున్నానని శ్రీ సుబ్రహ్మణ్యం నేడు అన్నారు-

మన పరిశ్రమలకు ప్రగతి కృషి ద్వారా విదేశాల్లోపలి తోగాలకు పైశ్రమలకు అవకాశాలు లభించకపోయినా కనీసం దారిద్ర్యం తొలగాలి- ఈ ఆదర్శంతోనే మనం ముందుకు పోవాలి- అయితే విదేశాలనుండి సాంకేతిక నైపుణ్యాన్ని యెంతగా తెచ్చుకున్నప్పటికీ దాన్ని జీర్ణించుకొని వినియోగించుకోగల సమర్థశక్తి మన వద్దకూడా ఉండాలి కాబట్టి మన దేశములో కూడా పారిశ్రామిక విజ్ఞానాభివృద్ధికి పరిశోధనలకు తగు ప్రాధాన్య స్థాయి ఏర్పడాలని ఈ రంగంలో అంతగా ప్రగతి కనిపించటము లేదని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

హైదరాబాదు కెమికల్స్ ఫెర్టిలైజర్స్‌కంటె మాకే హైదరాబాదు ప్రభుత్వ ప్రోత్సాహంతో, 1943 లో స్థాపించబడింది. తొల్లింటివల్లో అప్పట్లో ఈ సంస్థ నిర్వహించిన కర్మాగారము లాభసాటిగాపడవలేదు. ఇప్పుడు ప్రభుత్వ ఆర్థిక స్తోమతతో మౌలాలీవద్ద పల్యూరికు ఆసిడ్, సూపర్ ఫాస్ఫేట్ ప్లాంటుల్ని స్థాపించింది. ఈ సంస్థకు ఇంకా విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించబడలేదు. పొంకజనరేటర్లతో ఫ్యాక్టరి ప్రారంభమంతటా కొంతవరకు అవసరమైన విద్యుత్తును సంస్థవారే సమకూర్చుకుంటున్నారు.

ఈ సంస్థ గత చరిత్రను ప్రస్తావించి శ్రీ సుబ్రహ్మణ్యం పరదేశా పరిశ్రమ ప్రభుత్వ నిర్వహణలోఉంటూ వస్తానికి గురైతే అవస్థాతి ఎక్కువగా ఉంటున్నదని ప్రయివేటు పరిశ్రమలుకూడా ఇలా నష్టానికి గురైనా వాటినిఎవరూ పట్టించుకోరని ప్రభుత్వ పరిశ్రమలు విజయవంతమై నప్పటికీ పేరురాదని ప్రస్తావించారు. కాని సామర్థ్యాన్ని పోషించాలంటే కనీససంఖ్య సిబ్బందితోనే సాధ్యమని సిబ్బంది హెచ్చిన కొద్దీ అసామర్థ్యం కూడా హెచ్చుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఈమౌలాలీకర్మాగారానికి యంత్రాలను జె.సి.పి లిమిటెడ్‌వారు డి.సి.ఎం (ఢిల్లీ) వారు సమకూర్చారు. ఈ యంత్రాలకై 20 శాతం మాత్రమే విదేశీ మారక ద్రవ్యరీ జనరలైమైంది. ఫ్యాక్టరీ నిర్మాణానికి కూడా అతి తక్కువమంది-16మందిస్కిల్డు, 9మంది సెమిస్కిల్డు కార్మికులు పని చేశారు.

హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ సంస్థ అధ్యక్షుడు వయ్యద్ అలీ ప్రాగతో పవ్యాసమిస్తూ మౌలాలీ కర్మాగారాన్ని విస్తరించి హైడ్రోక్లోరిక్, నైట్రిక్ యాసిడ్ ప్లాంట్లు ఆటంప్లాంటుకూడా స్థాపించాలని తలపెడుతున్నట్లు తెలిపారు- ఈ ఫ్యాక్టరీలో తయారయ్యే ఫెర్టిలైజర్లు వరంగల్, నిజామాబాద్ కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలకు అందుతాయి- మూడో ప్రణాళికలో రాష్ట్రానికి 8వ్వర లక్షల టన్నుల ఫెర్టిలైజర్లు ఏటా కావాల్సిఉండగా రాష్ట్రంలో యిప్పటి ఈ మౌలాలీ కర్మాగారంతోపాటు ఉత్పత్తిఅయ్యే ఎరువులు 2 లక్షల టన్నులే అవుతున్నాయి-

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షోపన్యాసమిస్తూ మౌలాలీ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ మంచి భవిష్యత్తు ఉండగలదని హైదరాబాదులో ఏర్పాటవుతున్న మందుల కర్మాగారానికి అవసరమయ్యే వస్తువుల్ని కొన్నిటిని సప్లయిచేయడానికి ఈ కర్మాగారాన్ని విస్తరించాల్సిన అవకాశం ఉంటుందని అన్నారు.

మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామ్మూర్తి ధన్యవాదాలర్పించారు.

ఆసియాలో కెల్లా పొడవైన రోడ్డు బ్రిడ్జి

బీహారులో సోన్ నదిపై రు. 2.1కోట్ల ఖర్చుతో నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్ర 15

ఢిల్లీ-కలకత్తాలమధ్య త్వరగా ఎకాఎకిన రోడ్డురవాణా జరిగే సౌకర్యం కల్పించే నిమిత్తం బీహారులో సోన్ నదిపై 8మైళ్ళనిడివిగలవంతెననిర్మించబడుతోంది

రు.2.7కోట్ల ఖర్చుతో నిర్మించే ఈ ప్రాజెక్టుకు రవాణా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీజగజీవన్ రామ్‌రేపు డెహారీ ఆన్ సోన్ వద్ద శంకుస్థాపన చేస్తారు.

డెహారీ ఆన్ సోన్ వద్ద నిర్మిస్తున్న ఈరోడ్డుబ్రిడ్జి ఆసియాలోని ఇట్టి వంతెనలకెల్లా నిడివైనదిగా ఉంటుంది. దీని నిర్మాణం రెండున్నర వర్షాలలో పూర్తి అవుతుంది. సుమారు 18 వేల టన్నుల సిమెంటు, మూడువేల రెండు వందల టన్నుల ఉక్కు ఈ బ్రిడ్జి నిర్మాణంలో ఉపయోగిస్తారు.

ఢిల్లీని కలకత్తాతో కలిపే గ్రాండు ట్రంకురోడ్డులో డెహారీఆన్ సోన్ వద్ద సోన్ నదిపై తప్పనిసరైన తక్కిన అన్నిచోట్లా బ్రిడ్జీలు ఇదివరకేర్పాటైవున్నాయి. డెహారీఆన్ సోన్ వద్దకూడా ఇప్పుడు ఈరోడ్డుబ్రిడ్జిని నిర్మించడంతో ఢిల్లీక-కలకత్తాలమధ్య ఎకాఎకి రోడ్డు రవాణా సౌకర్యం ఏర్పాటవుతుంది. ఇండియాలోని ఎంచుకొన్న కొన్ని జాతీయ రహదార్లను అభివృద్ధి పరచే నిమిత్తం అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఇచ్చిన రు.కోట్ల డాలర్ల (సుమారు- 29 కోట్లు) ఋణంతో అమలు జరిపే కార్యక్రమంలో భాగంగా రోడ్డు బ్రిడ్జి నిర్మింపబడుతోంది.

డిగాల్ హత్యకుట్ర మరోటి భగ్నం

ప్యారిస్, ఫిబ్ర 15

ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్‌ను హత్య చేయడానికి పన్నబడిన మరోకుట్రను సైనిక భద్రతా వ్యవహారాల అధికారులు నేడు భగ్నపరిచి పలువుర్ని అరెస్టు చేశారు.

జనరల్ డిగాల్ ఉదయము పూర్తి మిలిటరీ యూనిఫారంలో పారిస్‌లోని మిలిటరీ కాలేజీని దర్శించినప్పుడు శిక్షణమైన భద్రతా చర్యలు గైకొనబడ్డాయి. అప్పటికే హత్యకుట్ర జరిగినట్లు వదంతులు వ్యాపించాయి. ఆయనకాలేజీలో రెండున్నర గంటలుండి నిరపాయంగా వెళ్ళిపోయాడు.

కొందరు అధికారుల్ని నిన్ననే ఇళ్ళలోను రాత్రిపూట అరెస్టు చేశారని తెలుస్తున్నది.

అరెస్టయినవారిలో ఆరుగురుఉన్నతాధికారులున్నారని కాలేజీ కిటికీ నుండి డిగాల్‌ను కాల్చడానికి ఉద్దేశించిన ఒక టెలిస్కోప్ రైఫిల్ ఒక అధికారి ఇంట దొరికినదని తెలుస్తున్నది- అరెస్టయిన వారిలో మిలిటరీ కాలేజీ ఇంగ్లీషు భాషాధ్యాపకులొకరు ఉన్నారట-

డిగాల్‌ను చంపాలని జరిగిన పథకంలో ఇది ఐదవది-

కళాశాలలో నిర్బంధ సైనిక శిక్షణ

మార్చి 1న రాజ్యసభలో తీర్మాన ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

అన్నికళాశాలలలో నిర్బంధసైనిక శిక్షణను ప్రవేశపెట్టాలని కోరుతూ అధికార తీర్మానము మార్చి 1వ తేదీన రాజ్యసభలో ప్రతిపాదింపబడుతుంది. పన్నాలాల్ సాలోగి ప్రతిపాదించే ఈ తీర్మానము ఈ శిక్షణ పథకాన్ని పటిష్ఠముగా నడిపేందుకు మార్గాల సూచించుమని ఒక కమిటిని నియామనిగూడాకోరగలదు.

కలకత్తాలో కాశ్మీర్ చర్చలు

మార్చి 12న పార్శ్వంభ మవుతాయట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కాశ్మీర్ సమస్యపై ఇండియా-పాకిస్తాన్ మంత్రివర్గ స్థాయి చర్చలు పాల్గొనారిగా యీ వర్యాయం కలకత్తాలో 9వ తేదీన కాక 12వ తేదీన పార్శ్వంభ మవుతాయని తెలుస్తున్నది.

మార్చి 9న హోలీ పండుగ కావడమువల్ల యీ మార్పు అవసరమవుతున్నది మార్చి12మండి వాగ్దాదివాలు యీచర్చలు కొనసాగగలవు.

(1) నరసరావుపేటలో 18 వ తేదీన ముఖ్యమంత్రికి మున్సిపల్ మిడిల్ స్కూలులో వసూలుచేయబడిన రు 80 లమిమిన్ సలీర్ సుల్తాన్ సమర్పించినప్పటిచిత్రం. (2) గుంటూరు కలెక్టరు ముఖ్యమంత్రికి అదేరోజున లక్షా 10 వేల రూపాయలవద్దుమ రక్షణనిధికై అందజేశారు. (3) చిరాలంలో ఆదివారే వి.ఆర్.ఎస్. అండ్ వై.ఆర్.ఎస్. కాలేజిని ముఖ్యమంత్రి సందర్శించారు (4) ఒంగోలులో 18వ తేదీన ఒంగోలు కాలేజివిద్యార్థి శ్రీ హరిబాబాయణకు వక్తృత్వ పోటీలో ప్రథముడుగా నిల్చినందుకు బంగారుపథకం ముఖ్యమంత్రి బహూకరించారు.

మధ్య ప్రదేశ్‌కు "రాష్ట్రకళం"

ఫిబ్రవరి 24న భోపాల్‌లో ట్రోఫీ బహూకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అత్యధిక పెరుగుదల సాధించినందుగాను బహూకరించబడే అఖిలభారత ట్రోఫీ "రాష్ట్రకళశం" ఫిబ్రవరి 24న భోపాలులో జరిగే వేడుకలో మధ్యప్రదేశ్‌కు ఇస్తారు. కేంద్రవ్యవసాయశాఖమంత్రి డాక్టరు రామ్‌సుభాగ్ సింగు యీ ట్రోఫీని బహూకరిస్తారు. ఇతరులతో పాటు రాష్ట్రములోని వేర్వేరు ప్రాంతాలనుండి రైతులుగూడా ఈవేడుకకు హాజరుకాగలరు. 1959-60 రాబీ శాలములో ఆహారధాన్యాలఉత్పత్తిలో అధిక పెరుగుదల సాధించి, అంతే కిందటి మూడు సంవత్సరాలలోను రాష్ట్రములో సామాన్య ఉత్పత్తికి 25 శాతం అధికంగా ఆహారధాన్యాల ఉత్పత్తిని సాధించి, మధ్యప్రదేశ్ జాతీయ ట్రోఫీ గెలిచింది. ఈరజతట్రోఫీతో గూడా సమష్టిబహుమతి రూ.10,000 బహూకరించబడుతుంది. అభివృద్ధిపరచబడిన వ్యవసాయ దృక్పథం రాష్ట్రములో ప్రచారంలోకి తీసుకురావటానికి ఈ డబ్బు వినియోగించబడుతుంది.

1959-60 రాబీ పంట పోటీలో మధ్యప్రదేశ్ ఈపోటీ గెలిస్తే అదే సంవత్సరం ఖారీఫ్ పంట పోటీలో హిమాచల్ ప్రదేశ్ ప్రథమ స్థానం పొందింది. ఈ సంవత్సరంలోనే సిమ్లాలోజరిగే మహోత్సవేడుకలో హిమాచల్ ప్రదేశ్‌కు "రాష్ట్రకళం" బహూకరిస్తారు.

హిందూపూర్‌లో వర్గ కలహాలు

నిరపాయకరమైన పోలీసు కాల్పులు

హైదరాబాద్, ఫిబ్ర 15

ఒకవర్గంవారు మరొకవర్గానికి చెందిన ఆస్తుల దోపిడిచేయప్రయత్నించగా అనంతపురంజిల్లాలోని హిందూపూర్‌లో గతరాత్రి పోలీసులుకాల్పులుజరుపాల్సివచ్చింది. ఐతే ఈ కాల్పులవల్ల ఎవరూ గాయపడలేదు. రథం పూరేగింపు జరుగుతుండగా ఒకరాయివేయబడిందట. దీనిపై ఉద్రేకంపెరిగి రెండవ వర్గంవారి ఆస్తిని దోయడానికి ప్రయత్నం జరిగింది. పోలీసులు తోడ్పాటు కల్పించుకొని పరిస్థితుల అదుపు చేశారు.

మహారాష్ట్రలో రిటైర్‌మెంటు వయస్సు

బొంబాయి, ఫిబ్రవరి 15

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల నిర్బంధ రిటైర్‌మెంటు వయస్సు 55మండి 58 సంవత్సరాలకు పెంచుతూమహారాష్ట్ర ప్రభుత్వము నిర్ణయాన్నితీసుకున్నది-

బోనకల్లు, తాండూరు, ఎర్రగుంట్లల్లో సిమెంటుఫ్యాక్టరీలు

కేంద్రం లైసెన్సులు మంజూరుచేసి ఉన్నట్లు శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలివిడి

(మా. వి.) హైదరాబాద్, ఫిబ్ర 15

ఆంధ్ర ప్రదేశ్‌లో మూడు సిమెంటు ఫ్యాక్టరీలకు కేంద్రం లైసెన్సు లిచ్చింది- ఒకటి ప్రభుత్వ రంగంలోను, మిగతా రెండూ ప్రయివేటు రంగంలోనూ ఏర్పడాల్సి ఉన్నాయి.

కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు మధ్యాహ్నం లేక్‌వ్యూ గెస్టు హౌస్‌లో విలేఖరులతో ముచ్చటిస్తూ పైవిషయం వెల్లడించారు.

రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్‌కు యిచ్చిన లైసెన్సు ప్రకారం బోనకల్లులోను, ప్రయివేటు పారిశ్రామిక వేత్తలకు యిచ్చిన లైసెన్సుల ప్రకారం తాండూరు, ఎర్రగుంట్లల్లోనూ సిమెంటు ఫ్యాక్టరీలు ఏర్పాటు కావాల్సి ఉన్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి కయ్యే కేంద్రవిధానం తగుప్రకారంచర్యలు గయికొంటూనే ఉన్నాయనిఆయన పేర్కొన్నారు- కొత్తగా పరిశ్రమలకు లైసెన్సులివ్వడంలో ఈవరకే వృద్ధిచెందిన ప్రదేశాల్లో ప్రతిశ్రమల స్థాపనను ప్రోత్సహించబోమని, కొన్ని కొన్ని రాష్ట్రాలు పారిశ్రామికముగా వెనుకబడిఉంటే వాటిలో పరిశ్రమలు స్థాపించేట్లయితే లైసెన్సులిస్తామని ప్రభుత్వము పారిశ్రామికుల్ని కోరుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు-

ఆంధ్రప్రదేశ్‌లో 18 చెక్స్‌టైల్స్ మిల్లులకుకూడా లైసెన్సు నివ్వబడినట్లాయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. అయితే చాలామంది లైసెన్సులు పొందికూడా పరిశ్రమలుస్థాపించనమాటవాస్తవమే- అటువంటివారిని పరిశ్రమలు స్థాపించేట్లు రాష్ట్ర ప్రభుత్వాలు తగుచర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు-

ప్రజలకు సిమెంటు సప్లయిచేయవలసి కొంత కోత అమలుపరచవలసి వస్తున్నదని రక్షణశాఖ మంత్రి సిమెంటువాడే అవసరాలదృష్ట్యా ఈ కోత కొనాళ్లు సాగకతప్పదనిటూడా ఒక ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం జవాబిచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌కు సేవచేయవలసి ఉన్నాను

మౌలాలీ సభలో కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తావన

(మా విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్ర 15

వయస్సులో నేనే కొంత పెద్ద అయినప్పటికీ మీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి రాజకీయ స్థాయిలో మాకన్నఉన్నతులనీ ఆయన కాంగ్రెసు అధ్యక్షులుగా ఉన్నప్పుడూ, మద్రాసు రాష్ట్రములో మంత్రిగా ఉన్నప్పుడూకూడా నన్ను సోదరునివలె చూసుకున్నారనీ ఆంధ్రప్రదేశ్‌కు నేనూ కొంత సేవ చేయవలసి ఉన్నానని నేడు కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రస్తావించారు. వాల్లో ప్రజాభిప్రాయాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నాయక రాష్ట్రంకాగలదనీ వాయకుల్లోవాయకులైన మీ ముఖ్యమంత్రి అందుకుమార్గదర్శకులు కాగలరనీ కూడా శ్రీ సుబ్రహ్మణ్యం మౌలాలీవద్ద సభలో ప్రసంగిస్తూ తెలిపారు.

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

ఇంకా జెకోస్లావేకియాతో ఒప్పందంపై సంతకాల వ్యవహారం పూర్తికాలేదట

(మా విలేఖరి) హైదరాబాద్, ఫిబ్రవరి 15

రామచంద్రాపురములో భారీ విద్యుత్పరికరాల కర్మాగారము స్థాపన విషయములో సందేహమేమీలేదని సూచిస్తూ కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం దాని స్థాపనకు తోడ్పడుతున్న జెకోస్లావేకియాతో ఇంకా ఒప్పందముపై సంతకాలు జరుగలేదనీ స్వామినాథన్ కమిటీ తిరిగివచ్చిన తర్వాత అవ్యవహారాలు పూర్తి చేయబడుతాయనీ నేడు విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

గత రెండు దినాలుగా నగరంలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యం యీరాత్రి విమానములో ఢిల్లీ వెళ్ళారు.

నేడు విలేఖరులగోష్ఠిలో శ్రీసుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్‌కుసంబంధించిన జల విద్యుత్పథకాల విషయమై చేయబడిన ప్రశ్నలకు జవాబులను విరాకరించారు. పారిశ్రామిక ప్రగతికివిద్యుచ్ఛక్తి అత్యవసరము కాబట్టి రాష్ట్ర విద్యుత్పథకాల మంజూరికి కేంద్రము ఏమి సహాయము చేస్తున్నదన్న ప్రశ్నకాయన అవిషయము తనకు సంబంధించినది కాదనీ, తమ తమ రాష్ట్రాల్లో విద్యుచ్ఛక్తి అవసరాల్ని తీర్చుకోవలసిన బాధ్యత రాష్ట్రాలదనీ రామచంద్రాపురం భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరికి సంబంధించినంతవరకూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పూర్తిగా సహకరిస్తూ విద్యుత్తు అవసరాల్ని తీర్చడానికి హామీ యిచ్చిందనీ తెలియచేశారు. వాగార్థున పాగర్ మండి యానిట్లను తెప్పించి రాష్ట్ర ప్రభుత్వం పాయపడడంవల్లనే రామచంద్రాపురం కర్మాగారపు తెలెలింగు పని ఇంత త్వరగా పూర్తయినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

రామచంద్రాపురం కర్మాగారంలో 25 మెగా వాట్ల జనరేటర్లు తయారు కావనీ, మొదట్లో 12 మెగావాట్ల జనరేటర్లు తర్వాత తర్వాత 55, 100 మెగావాట్ల జనరేటర్లు తయారుకావచ్చునని ఆయన వివరించారు. రామచంద్రాపురం ఫ్యాక్టరీ సమన్వయ అరకవడంతులవల్ల ఏర్పడినదేనని ఆయన ప్రస్తావించారు. ఈ కర్మాగారంతో పాటు అనుబంధ పరిశ్రమలుగా కాస్టింగ్, ఫాబ్రికేటింగు, వైరింగుమెటీరియల్, మోటార్లు, వాక్ ఫెన్సింగ్ కాంపోనెంట్ల పరిశ్రమలుకూడా విస్తరించగలవని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు అణు విద్యుత్కేంద్రం లభించేలవకాశం ఏమైనా ఉన్నదా అన్న ప్రశ్నకాయన లేదని జవాబిచ్చారు.

రాష్ట్రంలో విద్యుత్పథకాలకు మంజూరీ ఆలస్యంకావడాన్ని గురించి మద్రాసు మున్నగు రాష్ట్రాల్లో విద్యుత్పథకాల అధిక్యాన్ని గురించి ఒకవిలేఖరి ప్రశ్నించగా శ్రీ సుబ్రహ్మణ్యం మరోరాష్ట్రంలో ఏవో పథకాలున్నాయంటారు గాని ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్ వంటి బ్రహ్మాండమయిన పాత్రెక్టు లేవా అన్నీ కావాలంటే సాధ్యపడుతుందా అని పేర్కొన్నారు.

ఏమయినా పరిశ్రమల్లో రాష్ట్రాల మధ్య వ్యత్యాసాన్ని తొలగించడానికి కేంద్రం కృషిచేస్తుందని శ్రీసుబ్రహ్మణ్యం హామీయిచ్చారు.

విద్యుచ్ఛక్తి రంగంలో జాతీయ గ్రిడ్ ఏర్పడే అవకాశం కొన్నాళ్ళకైనా ఉండగలదన్న భావాన్ని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. జాతీయ గ్రిడ్‌కు అన్ని రకాల ఆమోదము అవసరమనీ తోసల్ గ్రిడ్‌ల ఏర్పాటుకాకపోయినా ప్రస్తుతం పొరుగురాష్ట్రాలతో కలిపి గ్రిడ్ ఏర్పాటువిధానము ఒకటి జరుగుతూనే ఉన్నదనీ ఆయన అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం చేత మధ్యాహ్నం రాష్ట్ర వాణిజ్య మండలి వారు తన గౌరవార్థం శాలిరిచిన విందుసమావేశంలో కూడా పాల్గొంటూ భారీ విద్యుత్పరికరాల కర్మాగారం విషయమయి హామీ పలికారు. ఈ ఫ్యాక్టరి అనుకున్న తీరున పనిచేస్తూ పారిశ్రామికంగా దాని కవసరాల్ని తీర్చడానికి హామీ యిచ్చిందనీ తెలియచేశారు. వాగార్థున పాగర్ మండి యూనిట్లను తెప్పించి రాష్ట్ర ప్రభుత్వం పాయపడడంవల్లనే రామచంద్రాపురం కర్మాగారపు తెలెలింగు పని ఇంత త్వరగా పూర్తయినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం చేత మధ్యాహ్నం రాష్ట్ర వాణిజ్య మండలి వారు తన గౌరవార్థం శాలిరిచిన విందుసమావేశంలో కూడా పాల్గొంటూ భారీ విద్యుత్పరికరాల కర్మాగారం విషయమయి హామీ పలికారు. ఈ ఫ్యాక్టరి అనుకున్న తీరున పనిచేస్తూ పారిశ్రామికంగా దాని కవసరాల్ని తీర్చడానికి హామీ యిచ్చిందనీ తెలియచేశారు. వాగార్థున పాగర్ మండి యూనిట్లను తెప్పించి రాష్ట్ర ప్రభుత్వం పాయపడడంవల్లనే రామచంద్రాపురం కర్మాగారపు తెలెలింగు పని ఇంత త్వరగా పూర్తయినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

రామచంద్రాపురం కర్మాగారంలో 25 మెగా వాట్ల జనరేటర్లు తయారు కావనీ, మొదట్లో 12 మెగావాట్ల జనరేటర్లు తర్వాత తర్వాత 55, 100 మెగావాట్ల జనరేటర్లు తయారుకావచ్చునని ఆయన వివరించారు. రామచంద్రాపురం ఫ్యాక్టరీ సమన్వయ అరకవడంతులవల్ల ఏర్పడినదేనని ఆయన ప్రస్తావించారు. ఈ కర్మాగారంతో పాటు అనుబంధ పరిశ్రమలుగా కాస్టింగ్, ఫాబ్రికేటింగు, వైరింగుమెటీరియల్, మోటార్లు, వాక్ ఫెన్సింగ్ కాంపోనెంట్ల పరిశ్రమలుకూడా విస్తరించగలవని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు అణు విద్యుత్కేంద్రం లభించేలవకాశం ఏమైనా ఉన్నదా అన్న ప్రశ్నకాయన లేదని జవాబిచ్చారు.

రాష్ట్రంలో విద్యుత్పథకాలకు మంజూరీ ఆలస్యంకావడాన్ని గురించి మద్రాసు మున్నగు రాష్ట్రాల్లో విద్యుత్పథకాల అధిక్యాన్ని గురించి ఒకవిలేఖరి ప్రశ్నించగా శ్రీ సుబ్రహ్మణ్యం మరోరాష్ట్రంలో ఏవో పథకాలున్నాయంటారు గాని ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్ వంటి బ్రహ్మాండమయిన పాత్రెక్టు లేవా అన్నీ కావాలంటే సాధ్యపడుతుందా అని పేర్కొన్నారు.

ఏమయినా పరిశ్రమల్లో రాష్ట్రాల మధ్య వ్యత్యాసాన్ని తొలగించడానికి ఇట్టి ఆంధ్రప్రదేశ్‌కు నేనూ కొంత సేవ చేయవలసి ఉన్నానని నేడు కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రస్తావించారు. వాల్లో ప్రజాభిప్రాయాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నాయక రాష్ట్రంకాగలదనీ వాయకుల్లోవాయకులైన మీ ముఖ్యమంత్రి అందుకుమార్గదర్శకులు కాగలరనీ కూడా శ్రీ సుబ్రహ్మణ్యం మౌలాలీవద్ద సభలో ప్రసంగిస్తూ తెలిపారు.

విజయ చిహ్నాలను ధరించండి!

మోటారు బండ్లకు, కార్లకు "V" చిహ్నాలు ఇప్పుడు రవాణా అధికారులవద్ద లభిస్తాయి.

కార్లకు:- రూ. 10-00 మాత్రమే

బస్సులు, లారీలకు: రూ. 25-00 మాత్రమే

మీ జిల్లా కోసరం రవాణా కమిషనర్‌ను కానీ, ఇతర రవాణా అధికారులను కానీ కలవండి.

మీ విజయ కాంతను

మీ కార్ల ద్వారా ప్రదర్శించండి!

వ. పో. పం. కా. అం. ప్ర.

తెలుగు-ఉర్దూ సాంస్కృతిక సంస్థ

సంగారెడ్డిలో యేర్పాటు

సంగారెడ్డి, ఫిబ్రవరి 15

తెలుగుఉర్దూ సాంస్కృతిక సంఘం భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన సంగారెడ్డిలో శ్రీయుతులు కె. కృష్ణమాచారి మాజీ యం.ఎల్.ఏ. అధ్యక్షతన ప్రారంభింపబడినది శ్రీ వి. పోచప్ప, షమీమ్‌కురేషి, డా॥ సుదర్శనరావు గులాంమహ్మద్ షహర్ గోపాలరావుపాటిల్, రఫీఉద్దీన్ రహిమాన్, అలీముద్దీన్ జాఫ్రి, వారాయణరావు కార్యవర్గసభ్యులుగా నియమించబడ్డారు.

పటాన్‌చెర్వులో కుటుంబ నియంత్రణ శిక్షణశిబిరం

పటాన్‌చెర్వుగ్రామంలో యీ నెల 26వతేది నుంచి 8 రోజుల పాటు కుటుంబనియంత్రణ శిక్షణశిబిరం నిర్వహించబడుతుంది. భారత సేవక్ సమాజ్ దీనిని యేర్పాటుచేస్తున్నది. ఈ శిబిరంలో 60మంది కార్యకర్తలకుశిక్షణ యివ్వబడుతుందని తెలుస్తున్నది.

తెలుగులోనే కార్పొరేషన్ వ్యవహారాలు

స్వతంత్రసభ్యుడు శ్రీ కె. లక్ష్మీనారాయణ తీర్మానం

హైద్రాబాద్, ఫిబ్రవరి 15

మున్సిపల్ కార్పొరేషన్ కార్యక్రమాలన్నీ తెలుగులోనే జరుగాలన్న అంశాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ కె. లక్ష్మీనారాయణ అను స్వతంత్రసభ్యుడు ఒక తీర్మానానికి నోటీసు నిచ్చారు. రాష్ట్రంలోని ప్రధానశాసనసభ ప్రాధాన్య స్థాయి లేనప్పుడు శాసనరాష్ట్రాలు పర్యాటుచేసికూడా లాభంలేదని ఆయన ప్రస్తావించారు.

సర్చార్జి తగ్గింపు ఉండదు

ఆస్తిపన్నుపై 1958 ఏప్రిల్ 1 నుండి వసూలుచేయడానికి నిర్ణయమైన సర్‌చార్జిని గురించి దరఖాస్తులు పెట్టుకున్నవారికి ఆ సర్‌చార్జి తగ్గింపు ఉండబోదనీ ఒక్కసారిగా చెల్లించజాలనివారుంటే వీలుగా వాయిదాలపై చెల్లించే సౌకర్యం ఇవ్వబడుతుందనీ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ ప్రకటించింది.

స్వర్ణకారుల ఇబ్బందులు

రాష్ట్రముఖ్యమంత్రివద్దకు రాయబారం పంపనంకల్పం

శాతగూడెం, ఫిబ్రవరి 15

తమకు స్వర్ణకారులు కొన్ని పనులు చేయడంలేదని గతపాయత్రం ఇచ్చటం మాకేకాదు బంగారు కంట్రోలుపై తత్ఫలితంగా వల్ల తమ జీవనాధారపోయిందని అందువల్ల ప్రభుత్వం నిరంతరం ప్రతి కుటుంబానికి రెండువందలకు మాపాయల చొప్పున నగదురుపాలు మరియు వాయిదాపద్ధతిలో తీర్చుకునేలా ఇవ్వాలని కోరారు.

ఇక్కడి స్వర్ణకారులంతా త్వరలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివద్దకు ఒక రాయబారాన్ని పంపనిర్ణయించారు.

నిజామాబాద్ మున్సిపాలిటీ

అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానానికి యత్నం

(మా ప్రత్యేక విలేఖరి)

నిజామాబాద్, ఫిబ్ర 15

నిజామాబాద్ పట్టణ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీ కె.వి. గంగాధర్‌పై అవిశ్వాస తీర్మానము ప్రతిపాదించుటకు మున్సిపాలిటీలో ఉన్న 34 మంది సభ్యులలో 17 గురు సభ్యులు సంతకాలుచేసి జిల్లా కలెక్టరుకు ఈనెల 8వ తేదీన అందిచ్చినట్లు తెల్సినది.

ఇట్టి అవిశ్వాస తీర్మానమును పురస్కరించుకొని మార్చి 6వ తేది సమావేశం ఏర్పాటు చేయుటకు నిర్ణయించబడినదట.

నిజామాబాద్‌పట్టణములో జరిగిన మునిసిపల్ ఎన్నికల నుండి రెండుగా చీలిన గ్రూపులు జిల్లా మొత్తములో కాంగ్రెసులోకలవని తెలియుచున్నది. ఇట్టి గ్రూపులవల్ల కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

ఆలేరు వద్ద విమాన ప్రమాదం

ఇద్దరికి గాయాలు

భువనగిరి, ఫిబ్ర 15

భువనగిరి తాలూకా ఆలేరు గ్రామ సమీపములో జట్ పైలెటు విమానం 12-2-69 వాడు కూలిపడిపోయినది. ప్రమాదం జరిగిన ఫలితంగా అందులో వున్న ఇద్దరు తీవ్రంగా గాయపడినారు. వారిని వెంటనే ఆలేరు ఆసుపత్రిలో డాక్టరుగారు చికిత్సచేసి సికింద్రాబాద్ ఆసుపత్రికి పంపించినారు. విమానము వద్ద పోలీసు కావలావున్నది.

భువనగిరి పం॥ మాసు బ॥ పంచమి ఉ 10-8 విశాఖ రా 9-50 రా వ 2-13 మొ: 8-58 వరకు (శాలివాహన శకము: 87-11-1884) 16-2-1969 శనివారము

"ఆ తెలుంగు ఘనులం బాచును బాతకములు వాయ మొగులు వాసిన సంపద్యోతితుం డగు నమృతాంశుని భాతి వెలుంగు నాత్మ మోక్షపద మదిసుండి."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన నెం. 35280

16 ఫిబ్రవరి 1969

శని వారము

ప్రాంతీయ అసమానత్వం

—(0)—

కేంద్ర ప్రభుత్వ ఉక్కు భారీ పరిశ్రమలశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం హైదరాబాదు నగరమునందు ఒకసభలో మాట్లాడుచు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము పారిశ్రామికముగా చాల వెనుకబడిన రాష్ట్రమని స్పష్టపరచినారు. అంతేకాక పారిశ్రామికీకరణమునందు దేశములో ప్రాంతీయ అసమానత్వముగూడ కలదని యిందుకు ఉదాహరణగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమునే పేర్కొనవచ్చునని సుబ్రహ్మణ్యంగారి ఉపన్యాసము వలన వెల్లడియైనది. పరిశ్రమల విషయమున యీ ప్రాంతీయ అసమానత్వము లేక పక్షపాతమునకు తాము వ్యతిరేకులమనియు, అన్ని రాష్ట్రాలను సమానముగా అభివృద్ధి చేయుటకు ప్రత్యేకించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి యెక్కువ పరిశ్రమలను కేటాయించుటకు తాము కృషి చేయుచున్నామని యు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు విశదపరచినారు. అంతటితో ఆగకుండా యెక్కువ భారీ పరిశ్రమలను స్థాపించకపోయినచో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము అభివృద్ధి పొందజాలదని గూడ సుబ్రహ్మణ్యంగారు వాకుచ్చినారు. ఇంత చల్లని, తియ్యని మాటలు మాట్లాడినందుకు నిజముగా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు కేంద్ర మంత్రిగారికి కృతజ్ఞతలను తెలుపుకొనక తప్పదు. అయితే ఆచరణలోని అనుభవము మాత్రము యిట్టి మాటలకు పూర్తిగా భిన్నముగానున్నది.

రామచంద్రపురము భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణము నిలుపుదలవాయిదా పడదని గానీ కనీసము యీ ఫ్యాక్టరీ మరొక చోటికి తరలించబడదనిగాని స్పష్టమైన మాటలలో యింతవరకు కేంద్ర ప్రభుత్వము అధికారికముగా వాగ్దానము చేయలేదు. రామచంద్రపురము ఫ్యాక్టరీ కొరకు ప్రత్యేకముగా నియమితులైన ఉద్యోగులు వారి వారి పాత స్థానాలకు తిరిగి పోతున్నట్లు వార్తలు వచ్చుచునే యున్నవి; రామచంద్రపురము నుండి సిమెంట్ తదితర సామగ్రి తెల్లిచెరికి తరలించుచున్నట్లు వార్తలు ప్రకటితమగుచునే యున్నవి. ఇంత అనిశ్చితమైన పరిస్థితి యింకను యెన్నిరోజులు కొనసాగగలదో చెప్పలేము. సుబ్రహ్మణ్యంగారు ఢిల్లీలోని కొందరు పారిశ్రామిక వేత్తలకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమునకు వెళ్ళి పరిశ్రమలను స్థాపించమని సలహా యిచ్చినారట. కాని మనరాష్ట్రములో తగినవసతులు లేవుగనుక ఢిల్లీ పారిశ్రామిక వేత్తలు సుముఖతను ప్రకటించలేదట.

అందుచేత పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూవసతి, విద్యుచ్ఛక్తి, నీరు తదితరమైన సౌకర్యాలను కలిగించమని కేంద్ర భారీపరిశ్రమల మంత్రి రాష్ట్ర ప్రభుత్వానికి సలహా యిచ్చినారు; సలహా చక్కగానే యున్నది. కాని కేంద్ర ప్రభుత్వమునుండి తగిన సహకారము మాత్రము మృగ్యమగుచున్నది. కృష్ణా, గోదావరి నదుల మీద ప్రాజెక్టులు కట్టి కావలసినంత విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో పుష్కలమైన అవకాశాలున్నవి. ఈ అవకాశాలను వినియోగించుకొనకుండా పొరుగురాష్ట్రాల సోదరులు మడత పేచీలు పెట్టుచున్నారు. కేంద్రప్రభుత్వము జోక్యము కలిగించుకొని ఆంధ్ర ప్రదేశ్‌కు అన్యాయము కలుగకుండా చేయవచ్చును; దురదృష్ట వశాన కేంద్రప్రభుత్వము నిష్కామయోగాన్ని పాటించుచున్నది. భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకి అరువేల ఎకరాల చక్కని భూవసతిని, యితర సౌకర్యాలను రాష్ట్రప్రభుత్వము కలిగించలేదా! అంతచేసినా ప్రయోజనము లేకపోయినది. ఇప్పటికే తెలుగు ప్రజలలో నిస్పృహ వ్యాపించినది. ఈనిరాశామయ వాతావరణాన్ని యెక్కువ రోజులు పొడిగించడము యెంత మాత్రము మంచిది కాదు.

తంతి తపాలా మండలి ప్రతిపత్తి పెంపుదల

పోస్టుమాస్టర్ జనరల్ నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్ర 15

ఈఅత్యవసర పరిస్థితిదృష్ట్యా ఆప్రాంతంతి. తపాలా మండలి ప్రతిపత్తిని పెంచి, పోస్టు,అండ్ టెలిగ్రాఫ్ డైరెక్టర్ స్థానే పోస్టు మాస్టర్ జనరల్‌ను నియమించాలని నిశ్చయించారు.

పోస్టుమాస్టర్ జనరల్ హెడ్‌క్వార్టర్సు గౌహతిలో ఉంటుంది. అయితే ప్రస్తుతానికి అతని ప్రధాన కార్యాలయం షిల్లాంగులోనే వుంటుంది.

350 మంది రిక్రూటింపెంటు

మధ్యప్రదేశ్ పరిశ్రమల శాఖ నుండి

ఇందోర్, ఫిబ్ర 15

మధ్యప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ దాదాపు 40మందికార్యతఉద్యోగులతోసహా మొత్తము 350 మందిని రిక్రూటిచేయ నిర్ణయించినది. వేటి అత్యవసర పరిస్థితి కారణంగా పొదుపు చేయుటకుగాను ఇట్టి చర్య తీసుకొనబడుతున్నటుల అధికారవర్గాలుతెల్పుతున్నవి.

విశ్వమాయ నౌక నిర్మాణంలో ఆలస్యం

అగ్నిప్రమాదము దృష్ట్యా జరుగవచ్చు

బొంబాయి, ఫిబ్ర 15

గత మంగళవారం నిర్మాణంలో ఉన్న 9140 టన్నుల నౌక "విశ్వమాయ"లో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల ఈనౌకను భారతమిస్పింగ్ కార్పొరేషన్‌కు అరదజేయడంలో ఆలస్యం కాగలదని తలచబడుతున్నది.

పరుకుల నౌక "విశ్వమాయకు" ఏప్రిల్ నెలలో ప్రారంభోత్సవము జరుగవలసి ఉండెను.

వరంగల్ జిల్లాలో శాంతి భద్రతలు

రైఫిల్ శిక్షణ పొందుటలో విద్యార్థులు ఉద్యోగుల ఆసక్తి

(మా ప్రత్యేక విలేఖరి)

వరంగల్లు, ఫిబ్రవరి 15

వరంగల్ జిల్లా పోలీసు ప్రధానాధికారి, శ్రీ సుశీల్ కుమార్‌గారు మా విలేఖరితో ఇరిపిన ప్రత్యేక గోష్ఠిలో జిల్లాలో శాంతిభద్రతలు చాలా సక్రమంగా జరుగుతున్నాయని అన్నారు. దరిదాపు యాభై మంది ఇంజనీరింగ్ కాలేజి, కాకతీయ వైద్య కళాశాల మరియు ఎంప్లాయీస్ స్టేటు ఇన్సూరెన్సు ఆఫీస్ బృందం ఉద్యోగులు రైఫిల్ ట్రైనింగు పొందారని అన్నారు. అన్ని పాఠశాలలనుండి కాలేజీలనుండి దాదాపు 40 మంది ఉద్యోగులు మరియు 16 మంది స్త్రీ ఉద్యోగులు ఈ రైఫిల్ శిక్షణ పొందుటకు తమ పేర్లను నమోదు చేయించారని కూడా వారన్నారు. ప్రస్తుతం ఇద్దరు లేడీ డాక్టర్లు శిక్షణ పొందుతున్నారు- అధిక సంఖ్యలో రైఫిల్ శిక్షణను పొందుటకు స్త్రీ-పురుషులు వరంగల్లు నగరంలో ముందుకు వస్తున్నారనికూడా తెల్పినారు.

గత సంవత్సరం అనగా 1968 లో జరిగిన నేరాల వివరాలను తెల్పుతూ శ్రీ సుశీల్ కుమార్ ఇలా అన్నారు. "1968 లో 45 హత్యలు, 8 డకాయతీలు, ఒక రాబరీ జరుగగా 1967 లో 45 హత్యలు, 8 కిడకాయితీలు 7 రాబరీలు జరిగినవి. అటులనే 1968 లో 174 గృహ దోపిడీలు, 114 మామూలు దోపిళ్ళు మరియు 80 పశువుల దొంగతనాలు జరుగగా 1967 లో 145 గృహ దోపిళ్ళు, 178 మామూలు దొంగతనాలు మరియు 58 పశువుల దొంగతనాలు జరిగినవి. మొత్తము దొంగతనాలు-దోపిళ్లు మరియు హత్యలు కలిసి 1968 లో 867 జరుగగా 1967 లో 426 జరిగినవి. అంటే గత సంవత్సరం కంటే 18.8 0/0 తక్కువన్నమాట".

మొత్తంమీద నారాజకీయ హత్యలు జరిగినట్లు తెలుతున్నది. గత రెండు సంవత్సరాలలో హత్యల సంఖ్య ఒకేవిధంగాకూడా యున్నది. హత్యలు రాజకీయ మునకు సంబంధించినవి కావని, కేవలం ప్రేమ, ఆస్తి వగైరాలకు సంబంధించి జరిగినవని పోలీసు సూపరింటెండెంటుగారు తెల్పినారు కూడా.

జిల్లా పరిషత్ సమావేశం

ఈ మధ్య సమావేశమైన వరంగల్ జిల్లా పరిషత్, వ్యవసాయక, పారిశ్రామికాభివృద్ధి-సహకారాల్లు, సాంఘిక సంక్షేమ మరియు ఆర్థిక ఉపసంఘాలు నిన్నటితో పూర్తి గావించబడినవి. ఈ సమావేశాలకు జిల్లా కలెక్టర్ శ్రీనివాసాచారిగారు అధ్యక్షత వహించారు.

నుడికొండ బ్లాకులోని నుడికొల్లి గ్రామంలో గ్రామ రోడ్లను మరియు డ్రైనేజి కాలువలకుగా రు. 15,170-00లను మంజూరి చేసింది. రు. 57వేలు అయిదుమైళ్ళపొడవు రోడ్డును మాధారంనుండి-వాగారం వరకు నిర్మించుటకుగాను రహదార్ల అభివృద్ధి ఉపసంఘం మంజూరి చేసింది. మరొక 12 వేల రూపాయలను ములుగు చలవాయ ప్రాథమిక రోడ్లు బాగుచేయుటకుగాను మంజూరి చేయబడినవి. రు. 21,050-00 లను మడికొండ, దేవ్యాల మరియు వరంగల్లు నగర ప్రాంతాలలో నర్సీడిగా 20,19,5 బావులను పరుపగా ప్రత్యుటకు మంజూరిఇస్తూ వ్యవసాయాభివృద్ధి ఉపసంఘం తీర్మానించింది. 2 వేల రూపాయలను "కలరా" నిర్మూలనకు గాను ప్రజారోగ్య ఉపసంఘం 1962-63 సంవత్సరానికి మంజూరి చేసింది. హరిజనులకు గృహ నిర్మాణం కొరకు రూ. 10,800-00 కూడా మంజూరి చేయబడినవి. గృహ నిర్మాణ పథకం క్రింద రు. 3,600లు అదనముగా చిట్యాలజ్లాకుకుమంజూరి ఇవ్వబడినది. హరిజనులకు మరియు ఇతర షెడ్యూల్డు కులాలకు స్కూలర్ షిప్పులు ఇవ్వటానికిగాను ఈ సంవత్సరములో రు. 7000లు మంజూరి చేయబడినవి. రు. 400 వరంగల్లు కస్తూరిబా మహిళా సమాజానికిఇచ్చుటకుకూడా తీర్మానించబడింది. ఆర్థిక ఉపసంఘములు గు, పర్వన్నపేట, పరకాల, కొడకండ్ల, నర్మెట పంచాయతీ సమితుల బడ్జెటు ఇస్టిమేట్లను మంజూరి చేసింది. ఈక్రింది విధంగా ఆయా సమితుల ఇస్టిమేట్లు 1968-64కుగాను రూపొందించబడినవి:-

వర్ధన్నపేట:-ఓపెనింగు బ్యాలెన్సు: రు. 1.78,106-06; ఆదాయము 11,01,873-00;ఖర్చు 11,58,520 కొడకండ్ల:- ఓపెనింగు బ్యాలెన్సు రు. 2,04,289-12; ఆదాయము రు. 6,96,478 0 0; ఖర్చు రు.6,76,028-87 ములుగు ఓపెనింగు బ్యాలెన్సు రు. 2,44,569-38; ఆదాయం రు. 9,61,612-00 ఖర్చు రూ. 8,62,866-00;నర్మెట ఓపెనింగు బ్యాలెన్సు రు. 22,563 ఆదాయము రు. 4,17,897 ఖర్చు రు. 3,69,803.

వరంగల్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ చలపతిరావుగారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 గృహాలు హన్మకొండలోగల కొత్తూరులో ఎరుకలవారి కొరకునిర్మించుటకు రు. 5 వేలను మంజూరీ చేసిందని తెల్పినారు. నిర్మాణ కార్యక్రమం త్వరలో ప్రారంభము కాగలదని కూడా అన్నారు.

కలరావ్యాధివల్ల ఆరుగురి మృతి

వరంగల్లు జిల్లా ఆలేపూర్ మరియు రావిగూడెం గ్రామాలలో "కలరా" వల్ల ఇంకవరకు ఆరుగురు చనిపోయినట్లు మరిపెడ పంచాయతీసమితిఅధ్యక్షులు శ్రీ రామసహాయం సురేందర్ రెడ్డిగారు తెల్పినారు. జిల్లా ప్రజారోగ్య శాఖవారు వెంటనేతగినచర్యలు తీసుకొనాలని కూడా వారు అన్నారు.

ఎన్నూరులో ఎరువుల కర్మాగారము

మద్రాస్, ఫిబ్రవరి 15

మద్రాస్‌కు దేరునన ఎన్నూరులో కాంపౌండ్ ఎరువుల కర్మాగారానికి "కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఫిబ్రవరి 8వ ప్రారంభోత్సవం చేశారు. మొదటి దశలో సాలుకు 52,000 టన్నుల అమ్మోనియం ఫాస్ఫేట్ తయారవుతుంది. ఈ కర్మాగారంలో మొక్కలకు అవసరమయ్యే ఆహారము లన్నీ తగు పాళ్ళలో ఎరువులో ఉంటవి. వ్యాపారస్తుల నిర్వహణలో ఇట్టి కర్మాగారం మరొకటిలేదు. ఈ కర్మాగారం నెలకొల్పడానికి కానుపెల్లు డెవలప్‌మెంటు కార్పొరేషన్ రూ. 6,10,000 కైమక్ కార్పొరేషన్ సంస్థ రూ. 3,00,000 ఇండియా స్టేట్ బ్యాంకు రూ. 1,50,000 లూ అప్పుగా పారీ అండ్ కోకు ఇచ్చినవి. ఇండియా-భారత దేశాల సహకార కృషికి మరొక నిదర్శనము ఈ కర్మాగారము.

కాశ్మీరు సమస్యకు ఆయుధ సహాయానికి లంకె

ఉండరాదని లండన్‌లోని భారత హైకమీషనర్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 15

భారత దేశము కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవాలన్న ఆసక్తి నికలిగి ఉన్నది. భారతదేశానికి ఇచ్చే ఆయుధ సహాయాన్ని ఈసమస్య దృష్ట్యా పరిశీలించడము సరియైన పద్ధతి కాదు. కాశ్మీర్ సమస్యకు భారత దేశానికి ఇచ్చే ఆయుధసహాయానికి లంకెపెట్టరాదు అని యు. కె. లోని భారత హైకమీషనర్ ఎం. సి. చాగ్లా నిన్న ప్రకటించారు.

రాయల్ కామన్‌వెల్తు సొసైటి విందు సమావేశములో ప్రసంగిస్తూ చాగ్లా భారతదేశంలోని ప్రతిఒక్కరూ కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో జరిగే సంప్రదింపులు ఫలప్రదం కావాలని కాంక్షిస్తున్నారని తెలిపారు. కాశ్మీర్ ప్రస్తుతపరిస్థితి ఆర్థిక సాంఘిక సౌలభ్యాల దృష్ట్యా ఈసమస్య పరిష్కరింపబడ వలెను అని వీరన్నారు. మత ప్రాతిపదికపై కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి భారతదేశము ఎన్నటికీ అంగీకరించ బోదని చాగ్లా తెలిపారు. "పాకిస్తాన్‌కు పనిచేయకుండా చూచినా కాశ్మీర్‌పై హక్కులేదు ప్లబిసైట్ గూడా కాశ్మీర్‌లో జరుపవలసిన అవసరములేదు. ఇప్పటికే భారతదేశంలో మూడు మార్లు ఎన్నికలు జరిగినవి. కాశ్మీర్ ప్రజలు తమ నిర్ణయాన్ని పలుమార్లు ప్రకటించారు" అని వీరు అన్నారు.

తిమ్మరాయనిపాలెంలో కుట్టుపని కేంద్రం

వరంగల్, ఫిబ్రవరి 15

తిమ్మరాయనిపాడు గ్రామములో వెంకొండ పంచాయత్ సమితి అధ్వర్యంలో అల్లిక మరియు కుట్టుపని కేంద్రం తెరువబడింది. ఈ కేంద్రానికి పంచాయత్ సమితి అధ్యక్షులు గంట ప్రతాపరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ప్రస్తుతాంశం

ఆసియా - ఆఫ్రికా దేశాల సమైక్యత-కొత్తసమస్యలు

ఆసియా ఆఫ్రికాదేశాల సంఘటన, సమైక్యతఅన్నది ఇటీవల కొన్ని సంవత్సరాలుగా ఎదుగుబొదుగులేనిఉద్దేశంగా ఆదర్శంగా తయారగుచున్నది. అలాగాలు కన్పించవచ్చు. దానిపేరు చెబితేనే ఒకర్లుపురించే ఒకవిధమైనఆవేశోద్వేగ భావంలోపడి అణగారిపోయింది ఈ ఆదర్శం తొలినంవత్సరాలలో బహుళ ఇలా జరగడం తప్పనిసరే అయిఉండవచ్చు. అయితే వాటిగురించాలాలపాటు నిలబడగల ప్రయోజనం ఏర్పడినా సాధించాలిఅంటే సంగతి సందర్భాలను యథార్థరీత్యా లోతుపరచు కోవడం అనే పునాదిమీద ఈ ఆశయ మహాసౌధాన్ని నిర్మించడం అవసరమౌతుంది. అలాకాని పక్షంలో బలంగా గాలి ఎటువీస్తే అటుకొట్టుక పోయే ప్రమాదంఉన్నది. టూంగన్నీశాలో మోషీఅనే చోట మొన్ననే ఆఖరయిన ఆసియా- ఆఫ్రికా దేశాల సమైక్యతా విషయాల మహాసభనుబట్టి సంగతి సందర్భాలను అంతబా కట్టుకోడానికి వీలు కలుగుతుంది.

ప్రధాన సూత్రాలు కొన్నిటిని ముందుగా పునర్వరణ చేసుకోవడం అవసరం. ఏదోఒకదానినుంచి రక్షణ కోసమని రూపొందిరచుకున్న విధానంగా భావించుకోరాదు. ఈ ఆసియా ఆఫ్రికాదేశాల సమైక్యతను ఇతరులను ఎదుర్కొని నిలవడానికి తగిన సంఘటనగా దీనినిపరిగణించడం మూలముగా చాలా హానికలగవచ్చు. వలసవిధాన ప్రాతికూల్యం అనేది ఈ ఆదర్శానికి గల ప్రయోజనాలలో ఒకటిగా చెప్పకోవచ్చు అంతే. ఈ రెండు ఖండాలలోనిదేశాలకి ఉమ్మడి సమస్యలున్నాయని వీటిని గురించి ఆయాదేశాల వారు పరస్పరం సంప్రదించుకోవడం సహాయం చేసుకోవడమూ అవసరమన్న సంగతి కూడా గమనించాలి. వలసరాజ్య విధానాన్ని దూరంగా ఉంచాలి అన్నది ఎవరూ అనేపణదెప్పడానికి అవకాశంలేని ఉద్దేశం. మోషి మహాసభను ప్రారంభిస్తూ శ్రీ జూలియస్ నైరేరే ఈ ఉద్దేశాన్నే వ్యక్తం చేశారు. ఆఫ్రికాలో మామిగతా ఆంగోలాలో మొజాంబిక్ పోర్చుగీసువారి నిరంకుశ పాలన దక్షిణ రొడీషియా దక్షిణాఫ్రికాలలో జాతిదురహంకారం అంతకంతకు తీవ్రరూపందాలుస్తున్న సమస్యలు. వాటివిషయం వెంటనే ఆలోచించడం అవసరం. అంతిమఘడియలు సమీపించిన సామ్రాజ్య వాదరాజ్యాలు వేసే ఎత్తుగడలను కూడా పురచిపోవడానికి వీలులేదు. సామ్రాజ్యవాద తత్వంఅనేది అంతసులభరీతిగా అంతమయ్యేది కాదుఅంటారు. కాబీ వలసరాజ్య విధానానికి రోజులు సమీపిస్తున్నాయన్నది సుస్పష్టమయిన విషయంసామ్రాజ్యవాదంఅంతమవుతున్నదనేది కూడా జగద్విదితమే. కనక వలసరాజ్యవిధాన ప్రాతికూల్యాన్ని గురించి ఈవాదు తరిచితరిచి చెప్పడం పరిణయిన వర్తమాన కాలాలు. మొన్న ఈమధ్య టెల్ అవీవ్‌లో జరిగిన మహాసభలో కొన్నిదేశాల ప్రతినిధివర్గాలు నిరాయుధీకరణ యుద్ధం శాంతిఅన్న ప్రాతిపదిక మీదనే గుర్తించ నిరాకరించరన్నప్పుడు దీనిలక్షణాలు పొడసూపినయ్.

ఆసియా- ఆఫ్రికా దేశాల సమైక్యతఅన్నది ఇతరులతోపొత్తులేకుండా గిరి గీచుకుని కూర్చోడానికేనన్న ధోరణి పోయి సాఖాన్‌సంగతి సందర్భాలకు అనుగుణంగా అభ్యుదయకరమైన భావాల ప్రకారం రూపొందించుకోవలసిన ఆదర్శంగావర్తడాల్సి ఉంది. ఆసియా-ఆఫ్రికాదేశాలు పరులతో ప్రమేయంలేని బృందంగా ఏర్పడ జాలవు. అంతకంతకువృద్ధిచెందుతున్న విశ్వమానవసమాజంలోఉపయోగకరమయిన పద్ధతులుగా వారు తమ పాత్రను నిర్వహించవలసి ఉంటుంది. సభ్యంచంలో దేశాలు పరస్పరం ఆధారపడటం అవసరమన్న సంగతిని అంతకంతకు ఎక్కువగా గుర్తిస్తున్నారు. ఈ పరిస్థితిని ఆసియా-ఆఫ్రికా దేశాలు తమ ప్రయోజనానికి వినియోగించుకోవాలి.

వివాదగ్రస్తమయిన వ్యవహారాలు వేటిని చర్చుతీసుకోరాదని నిర్ణయించడమయింది. గనక మోషీలో జరిగిన మహాసభ ప్రారంభమే అవసరం గా ఉందని ఎవరైనా భావించవచ్చు. ఇందులో ఒక ప్రమాదంఉంది. యథార్థాలను ఉన్నవిఉన్నట్టుగా గుర్తించే పద్ధతినే ఆసియా ఆఫ్రికా దేశాల సమైక్యతను రూపొందించుకోవాలి. ఉత్తరోత్తరావర్తనే యథార్థాలను కూడా దృష్టిలో ఉంచుకోవడం అవసరం. గతకొన్ని సంవత్సరాలుగా ఒక్కటైనా భారతదేశాలమధ్యనేకాదు ఆసియా ఆఫ్రికా ఖండాలలోని మరికొన్ని దేశాల మధ్యకూడా పొలికమైనఅంశాల విషయంలో తేడాలు

(చివరిపేజీ చూడుడు)

మహారాష్ట్రలో ప్రత్తి నూనెగింజలఉత్పత్తి

పెంచేందుకు సమగ్ర పథకం రూపొందింపు

బొంబాయి, ఫిబ్రవరి 15

ప్రత్తి మరియు నూనెగింజల మహారాష్ట్రలో గరిష్టస్థాయిలోఉత్పత్తిచేయడానికై సమగ్రమైన కార్యక్రమం రాష్ట్రమరియు కేంద్రప్రభుత్వఅధికారులు రూపొందించారు. ప్లానింగ్ కమిషన్ ప్రత్యేక వ్యవసాయ కార్యక్రమాల వలహాదారు రాజా నరేంద్రసింగ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంక్రింద దాదాపు 65 లక్షల ఎకరాల భూమిలో సాలీనా 15-50 లక్షల టన్నుల ప్రత్తి మూడవ పంటకాలానికి ఉత్పత్తిచేయబడుతుంది- రెండవ ప్రణాళికాంతానికి పటా 12.20 లక్షలటన్నుల ప్రత్తిఉత్పత్తిని మహారాష్ట్ర అందుకున్నది- 1963-64 సంవత్సరానికి లక్ష్యంగా 18.54లక్షల టన్నుల నిర్ణయించబడింది-

1963-64 లో సాంప్రదాయ వ్యవసాయ పథకం క్రింద దేవరాజ్ ప్రత్తి వేయబడుతుంది- సాంప్రదాయ వ్యవసాయంవల్ల 1963-64 లో ప్రత్తి ఉత్పత్తి 14.44 లక్షల టన్నులు అందుకోగలదు. 1965-66 వరకు 16.7 లక్షల టన్నుల ఉత్పత్తి కాగలదు.

ఇరాక్‌లో, ఇంకా పలుచోట్ల పోరాటం

అమెరాప్రాంతంలో కాశింవర్గాల ప్రాబల్యం

బగ్దాద్, ఫిబ్రవరి 15

